పీఐఈ
(డీఎస్సీ ప్రత్యేకం)

నిపుణ

నమస్తే తెలంగాణ
Telangana Today

# భగవంతుడిని విశ్వసించనివారు.. పునర్జన్మను నమ్మేవారు

**మార్చి 22 తరువాయి...**

### జైన విద్యా విధానం

- జైన లేదా జిన అంటే భౌతిక సుఖాలను నియంత్రించుకొని మోక్షాన్ని పొందినవారు. వీరినే హీరో, విజేత లేదా జయించినవారు అంటారు.
- జైనులు భగవంతుడిని విశ్వసించరు. కానీ పునర్జన్మ, కర్మను నమ్ముతారు.
- ఈ అనంత విశ్వాన్ని నడిపించే శక్తి రెండు భాగాలు.
  1. ఉత్ సర్పిని అంటే ఆనందం, సంతోషం, వైభవం,
  2. అవసర్పిని అంటే దుఃఖం, బాధ
- జైనమత మూలపురుషుడు - రుషభనాథుడు. వీరిని మొదటి తీర్థంకరుడు అని అంటారు. తీర్థంకర అంటే తీరానికి చేర్చేవాడు, త్రిరత్నాలను సాధించినవారు.
- పార్శ్వనాథుడు- 23వ తీర్థంకరుడు, చారిత్రక పురుషుడు
- వర్ధమాన మహావీరుడు- తల్లి త్రిశాల, భార్య యశోధర, తండ్రి సిద్ధార్థ.
- ఇతడిని 24వ తీర్థంకరుడు అంటారు. జైన మతాన్ని వెలుగులోకి తీసుకొచ్చినవాడు. 'సర్వజ్ఞుడు' అనే బిరుదు పొందినవాడు.
- త్రిరత్నాలు- సమ్యక్ దర్శనం- విశ్వాసం, సమ్యక్ జ్ఞానం, సమ్యక్ చరితం-ప్రవర్తన

### పంచమహావ్రతాలు

1. సత్యం
2. అహింస-హింసించకుండా ఉండుట
3. అస్తేయ- దొంగతనం చేయరాదు
4. అపరిగృహ- బంధనాల నుంచి విముక్తి
5. బ్రహ్మచర్యం- వర్ధమాన మహావీరుడు ప్రతిపాదించాడు. 1-4 వరకు ఉన్న నియమాలను పార్శ్వనాథుడు ప్రతిపాదించాడు.

- వీరిని అనుసరించి జ్ఞానం ఐదు రకాలు- యత్రి, శ్రుతి, అవధి, కేవలం, మన:పర్యాయం.
- మోక్ష సాధన వ్రతం- సల్లేఖన వ్రతం/సంతారా అంటే ఆహారం, పానీయాన్ని వదిలివేయడం.
- ముఖ్య సిద్ధాంతం- అనేకాంతవాదం అంటే ఒక వస్తువుకు భిన్న ధర్మాలు ఉంటాయి. కాబట్టి భిన్న కోణాల్లో పరిశీలించాలి.
- విద్యా లక్ష్యం: లోక కల్యాణం, పరలోక ప్రాప్తి. పరలోక ప్రాప్తి రెండు దశలు.
  1. సంవర, 2. నిర్జర
- విద్యా ప్రారంభ వయస్సు-5 సం.లు
- విద్యా సంస్థలు- జైన ఆరామాలు, జైన విహారాలు
- ఉపాధ్యాయుడు- జైన సన్యాసి
- సన్యాసి అంటే సంస్కృతి పరిరక్షకులు
- సన్యాసిగా నియమించటానికి అనుభవం 10 సం.ల పరివ్రాజక జీవితం.
- బోధన భాష- ప్రాకృతం
- ముఖ్య బోధనా పద్ధతి- వైయక్తిక బోధన (వ్యక్తిగత)
- జైన మతంలోని భాగాలు
- శ్వేతాంబరులు, దిగంబరులు
- భారతదేశంలో జైన మత దేవాలయాలు ఉన్న ప్రాంతం- మౌంట్ అబు
- మహిళా విద్యకు దూరం కావడానికి కారణం-పరిణయం

### బౌద్ధ విద్యా విధానం

- బౌద్ధ మతానికి మూల పురుషుడు సిద్ధార్థుడు/ గౌతముడు/బుద్ధుడు/ఆసియా జ్యోతి అని ప్రఖ్యాతి గాంచినవాడు. తల్లిదండ్రులు-మహా మాయ, శుద్ధోధనుడు



- సిద్ధార్థుడు బుద్ధుడిగా మారటానికి కారణాలు- 1.శిశువు, 2. రోగి, 3. వృద్ధుడు, 4. కళేబరం, 5. సన్యాసి.
- సిద్ధార్థుడు 29వ సంవత్సరంలో ఇంటిని వదిలేయడం- మహాభినిష్క్రమణం
- బౌద్ధ సిద్ధాంతానికి మరో పేరు- మధ్యేమార్గం
- బుద్ధుని మొదట బోధన సారనాథ్‌లో ధర్మ చక్ర పరివర్తన
- బుద్ధుడు తనువు చాలించుట 'కుశీ నగరం'లో
- నిర్యాణం చెందడం- మహాపరి నిర్యాణం
- బౌద్ధ విద్య ముఖ్య ఉద్దేశం- నిర్యాణం/మోక్షం
- బుద్ధుని బోధనలు శిష్యులు ప్రచారం చేయటాన్ని 'సంగీతి' అంటారు.
- బోధనలోని అంశం త్రిపీతకాలు- 1. వినయ పీఠిక (సంఘ జీవనం గురించి వివరిస్తుంది), 2. సుత్త పీఠిక (దీనిలో అనేక విషయాలను గురించిన చర్చలు, వివరణలు పొందుపరిచారు), 3. అభిధమ్మ పీఠిక (దార్శనిక విజ్ఞానం 7 గ్రంథాల్లో వివరించారు)

### ఆర్య సూత్రం

- దుఃఖం,
- దుఃఖానికి కారణం ఉంటుంది (ఇవి 12 కారణాలు ఉంటాయి. దీన్నే 'ప్రతిత్య సముత్పాదవాద' సిద్ధాంతం అంటారు),
- దుఃఖాన్ని నివారించవచ్చు,
- దుఃఖ నివారణ మార్గం అష్టాంగ మార్గం: సమ్యక్ దృష్టి, సమ్యక్ సంకల్పం, సమ్యక్ వాక్కు, సమ్యక్ కర్మం, సమ్యక్ జీవనం, సమ్యక్ వ్యాయామం, సమ్యక్ స్మృతి, సమ్యక్ సమాధి.
- బౌద్ధ విద్య ప్రారంభ వయస్సు 8 సం.లు
- అన్ని కుల, మతాల వారికి విద్యా ప్రారంభ ఉత్సవం- పబ్బజ్జ
- బోధనా భాషలు- పాళీ, పాకృతం, ఉన్నతవిద్యలను సంస్కృతంలో కూడా బోధించారు.
- పబ్బజ్జ అంటే పాళీ భాషలో ముందుకు వెళ్లడం అని అర్థం.
- విద్యా సంస్థలు- బౌద్ధ ఆరామాలు, బౌద్ధ విహారాలు
- విహారాలు ఎక్కువగా ఉండటం వల్ల మగధ సామ్రాజ్యాన్ని విహార్ అని పిలిచిన నేటి ప్రాంతమే బీహార్.
- బౌద్ధ కాలంలో గుర్తించిన విద్యాసంస్థలు- నలంద, తక్షశిల, నాడిమ, మిథిల, ఓదంతపురి
- ఉపాధ్యాయులు- సన్యాసి (10 సంవత్సరాల అనుభవం), ఆచార్య (7 సం.ల అనుభవం)
- జంతుబలి నిషేధం
- విద్యపై సమావేశాలు నిర్వహించారు. నెలలో రెండుసార్లు అంటే పౌర్ణమి, అమావాస్య.
- ప్రార్థన - బుద్ధం శరణం గచ్ఛామి
- **విద్యా లక్ష్యాలు:** నిరాడంబర జీవితం, జీవితానికి సంసిద్ధులు కావడం.
- కనీస విద్య అభ్యసన కాలం- 12 సంవత్సరాలు
- కింది స్థాయి విద్యలోని అంశాలు- చిత్రకళ, నూలు వడకటం, బట్టలు నేయడం మొదలైనవి
- అందరికి నైతిక శిక్షణ, విజ్ఞాన యాత్రలను బోధనల్లో భాగం చేశారు
- ఉన్నత విద్యలో 7 సం.ల వైద్య విద్య, న్యాయ శాస్త్ర వృత్తి, పారిశ్రామిక విద్యలు ఉండేవి.
- విద్యా ముగింపు ఉత్సవం- ఉపసంపద
- బౌద్ధమతం మహాయానం, హీనయానంగా విభజించబడింది. ప్రపంచస్థాయి విద్యార్థులందరిని ఒకేచోట చేర్చిన ఘనత బౌద్ధ విద్యదే.

### మహిళా విద్య

- మహామాయ ప్రోత్సాహంతో ప్రారంభించారు.
- సమనేరులు అనే విద్యార్థులను సంబోధించారు
- మహిళా ఉపాధ్యాయురాళ్లను 'భిక్షుణి' అంటారు
- సిలోన్ ప్రాంతంలో బౌద్ధమత వ్యాప్తికి కృషి చేసిన మహిళ- సంఘమిత్ర

**బౌద్ధకాలంలో గుర్తించిన విద్యా సంస్థలు**

- నలంద, తక్షశిల వేదకాలం నుంచి ఉన్నప్పటికి బౌద్ధకాలంలో తక్షశిలకు 7 సం.ల వైద్య విద్య, న్యాయ విద్యలో పేరు గాంచింది. వీటితో పాటు సాడియా, మిథిల, ఓదంతపురి, జగద్దల, నాగార్జున మొదలైన సంస్థలు.
- వేదకాలానికి గుర్తుగా కంచిలో వెలసిన ధర్మ పీఠం, బౌద్ధ విద్యా సంస్థలకు గుర్తుగా బెంగాల్‌లోని 'TOLS'

**మధ్యయుగ విద్యా విధానం (మహమ్మదీయుల విద్యా విధానం)**

- 8వ శతాబ్దంలో తరుష్కుల దండయాత్ర ద్వారా భారతదేశంలోకి మహమ్మదీయులు ప్రవేశించారు.
- ఇస్లాం మత మూల పురుషుడు- మహ్మద్ ప్రవక్త. అమీనా, అబ్దుల్లాల సంతానం
- ఇస్లాం అంటే ఆత్మ సమర్పణ
- మహ్మదీయుల పవిత్ర గ్రంథం ఖురాన్.
- ఖురాన్‌లోని భగవంతుని ఆజ్ఞలకు క్రియా రూపమే సున్నా. సున్నా అంటే వ్యాఖ్యానం.
- ఖురాన్‌లోని సురాహి-ఇ-ఇక్రా అనే అధ్యాయంలో ఇల్మ్‌ను అనుసరించి విద్యను అభ్యసించినవారు అల్లాకు ప్రీతిపాత్రులు.
- మహ్మద్ ప్రవక్తను అనుసరించి బంగారం దానం చేయడం కంటే విద్యను నేర్పడమే గొప్ప.
- మహమ్మదీయుల దృష్టిలో దేశభక్తుని ప్రాణం కంటే మేధావి కలంలోని సిరానే గొప్పది.
- విద్యా సంస్థలకు నష్టం కలిగించినవారు- మహ్మద్ గజినీ.
- ఉపాధ్యాయుడు/మతపెద్ద- మౌల్వి
- బోధనా భాషలు- అరబిక్, పర్షియన్, ఉర్దూ
- విద్యా ప్రారంభ వయస్సు- 4 సం.ల 4 నెలల 4 రోజులు
- విద్యా ప్రారంభ ఉత్సవం- బిస్మిల్లా (బాలురు), జార్పీఫాన్ (బాలికలు)
- బిస్మిల్లా ఉత్సవం సందర్భంలో ఖురాన్‌లోని 55, 87వ అధ్యాయంలోని ప్రవచనాలు పలకలేకపోతే వాటికి బదులుగా పలికిన పదమే 'బిస్మిల్లా'
- విద్యా సంస్థలు: మక్తాబ్, మదర్సా, మదర్సా-ఐలా
- విశ్వవిద్యాలయాలు లేవు.

### మక్తాబ్

- 1192 కాలంలో మహమ్మద్ ఘోరీ ప్రారంభించిన ప్రాథమిక విద్యా సంస్థ.
- మక్తాబ్‌లలో ముందు పద ఉచ్ఛారణ నేర్పేవారు. రాత కోసం కొంత శిక్షణా సమయం ఉండేది.
- ఖురాన్‌లోని ప్రార్థన అంశాల కోసం 30వ అధ్యాయం పలికించేవారు. మమ్‌కీమక్, కరికుషన్, ఖలీఖద్రి వంటి పవిత్ర గ్రంథాలను అభ్యసించేవారు.
- ఎక్కాలను వల్లెవేయడం- పహారాస్
- కట్టె పుస్తకాలు- టాక్టిస్ ను ఉపయోగించేవారు

### మదర్సా

- ఇల్‌టుట్‌మిష్ ఢిల్లీలో మదర్సా-ఇ-ముజ్జి అనే పేరుతో మదర్సాను ప్రారంభించారు.
- మక్తాబ్ అంటే కుతుబ్ అనే అరబిక్ పదంలో రాయడం నేర్పించే స్థలం అని అర్థం.
- మదర్సా దీనికి మూలమైన అరబిక్ పదం 'దార్స్' అంటే ఉపన్యాసం అని అర్థం.
- మదర్సా అంటే అరబిక్ పదంలో అభ్యసించే స్థలం అని అర్థం.
- మిత్రస ఇబ్రూ పదం. అంటే మత సంబంధ విషయాల అధ్యయనం అని అర్థం.
- ఈ స్థాయిలో విద్యా సంబంధ అంశాలు అంటే తాబ్జీ (వైద్య శాస్త్రం), రియాబి (విజ్ఞాన శాస్త్రం) మొదలైన విషయాలతో పాటు మత సంబంధ అంశాలు ఐదు ఇలాహి (ఆధ్యాత్మిక చర్చ) మొదలైన అంశాలు ఉండేవి.
- మానిటోరియల్ విధానంతో పాటు మానిటరింగ్/పర్యవేక్షణ/పెబ్బ, విశ్లేషణ, సంశ్లేషణ పద్ధతి.
- అక్బర్, ఔరంగజేబు

### గుర్తింపు పొందిన వ్యక్తులు

- అక్బర్- హిందూ, ముస్లింల మధ్య సామరస్యత, విద్యా సామర్థీకరణ, విద్యా విధానాన్నే మార్చటానికి కృషి చేసిన వ్యక్తి.
- ఔరంగజేబు- మహ్మదీయులకు మాతృభాషలో అభ్యసించుకునే అవకాశాలు కల్పించాడు.
- ఉన్నత ఉద్యోగాలు: ఖాజీ (జడ్జ్), వాజిర్ (మినిస్టర్)
- సరిగా అభ్యసించకపోతే తీవ్రమైన శిక్షలు విధించేవారు. బహుమతులుగా 'సనార్' వంటి సర్టిఫికెట్స్, టంషు అనే పథకాలు ఇచ్చేవారు

**విద్యా విధానంపై ఆసక్తి తగ్గడానికి కారణాలు**

- మహమ్మదీయులు పట్టణాలపై దృష్టిని పెట్టినట్లుగా గ్రామాలపై దృష్టిని కేంద్రీకరించలేదు.
- హిందువుల వీధి బడులు ప్రారంభం
- వైష్ణవ మత వ్యాప్తి
- భగవద్గీత ప్రచారం
- హిందూ సంస్కృతే గొప్ప
- సమాజ అవసరాలు తీర్చేలా విద్య ఉండాలి
- 8వ శతాబ్దం నుంచి 18వ శతాబ్దంలో బ్రిటిష్ వారు జోక్యం చేసుకునే వరకు మధ్యలో ఉన్న ఈ కాలాన్ని అత్యంత అంధకార యుగం (Darkest Education time) అంటారు.

### మహిళా విద్యా విధానం

- బాలికలకు మసీదుల్లో, మసీదును ఆనుకొని ఉన్న మక్తాబ్‌లలో ఖురాన్ చదవడం, రాయడం మాత్రమే నేర్పేవారు. పరదా విధానం ఉండేది. ఇది ఉన్నత వర్గ మహిళలకే అవకాశం ఉండేది. సార్వత్రీకరణ జరగలేదు.
  1. గుల్బావల్ బేగం- హుమాయూన్ నామా గ్రంథం రచించింది.
  2. రజియా సుల్తానా- మేధావి, యుద్ధ విద్యలు
  3. జహనారా బేగం, నూర్జహాన్, ముంతాజ్ బేగం సాహిత్యం, కళల్లో ప్రసిద్ధి చెందారు.
  4. జెబ్ ఉన్నిసా అరబిక్, పర్షియన్ భాషల్లో ప్రావీణ్యురాలు. ఈమె రచించిన గ్రంథం Dewana- E-Makhafi.
- డే స్కూల్స్‌ను స్థాపించినవారు- ముస్లింలు

### మాదిరి ప్రశ్నలు

1. జైన ధర్మం ప్రధాన తత్వం?
   1. సత్ప్రవర్తన 2. ఆధ్యాత్మిక చింతన
   3. కఠిన క్రమశిక్షణ 4. పైవన్నీ
2. త్రిరత్నాలు ఏ విద్యావిధానంలో అనుసరిస్తారు?
   1. జైన 2. బౌద్ధ
   3. వేద 4. ప్రాచీన
3. కింది వాటిలో జైన మత గ్రంథం కానిది?
   1. ద్వాదశాంగం 2. త్రిపీతకం
   3. త్రిరత్నాలు 4. పైవన్నీ
4. తీర్థంకరులు ఏ మత గురువులు?
   1. జైన 2. బౌద్ధ
   3. వేద 4. ప్రాచీన
5. పబ్బజ్జ అనే ఉత్సవం ఎవరికి సంబంధించినది?
   1. ముస్లిం 2. బౌద్ధులు
   3. జైనులు 4. చార్వాకులు
6. బౌద్ధుల కాలంలో వైద్య విద్యకు ప్రాముఖ్యత చెందినది?
   1. తక్షశిల 2. విక్రమశిల
   3. నాగార్జున 4. నలంద

సమాధానాలు

| | | | |
|---|---|---|---|
| 1. 4 | 2. 1 | 3. 1 | 4. 1 |
| 5. 2 | 6. 1 | | |



దుర్గాప్రసాద్
ఫ్యాకల్టీ,
ఏకేఆర్ స్టడీ సర్కిల్,
వికారాబాద్

నిపుణ
విద్య, ఉద్యోగ సమాచారం

**ఈసీఐఎల్‌లో..**

హైదరాబాద్‌లోని ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌లో ఇంజినీర్ ట్రెయినీ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 30
- విభాగాలు: ఈసీఈ, ఈఈఈ, మెకానికల్, సీఎస్ఈ
- అర్హతలు: సంబంధిత బ్రాంచిలో ప్రథమ శ్రేణిలో బీఈ లేదా బీటెక్ లేదా పీజీ ఉత్తీర్ణులై ఉండాలి
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: ఏప్రిల్ 13
- వెబ్‌సైట్: https://www.ecil.co.in

**బీఎస్ఎఫ్‌లో..**

బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బీఎస్ఎఫ్) ఎయిర్‌వింగ్‌లో గ్రూప్ సీ నాన్ గెజిటెడ్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 22
- పోస్టులు: అసిస్టెంట్ ఎయిర్ క్రాఫ్ట్ మెకానిక్, అసిస్టెంట్ రేడియో మెకానిక్, కానిస్టేబుల్
- విభాగాలు: మెకానికల్, ఏవియానిక్స్
- అర్హతలు: పదో తరగతి ఉత్తీర్ణతతో పాటు సంబంధిత విభాగంలో డిప్లొమా ఉత్తీర్ణత, పని అనుభవం, నిర్దిష్ట శారీరక ప్రమాణాలు కలిగి ఉండాలి
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: ఏప్రిల్ 15
- వెబ్‌సైట్: https://rectt.bsf.gov.in

**ఐబీపీఎస్‌లో...**

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్ (ఐబీపీఎస్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- పోస్టులు: ప్రొఫెసర్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ (ఐటీ), రీసెర్చ్ అసోసియేట్, హిందీ ఆఫీసర్, డిప్యూటీ మేనేజర్-అకౌంట్స్, అనలిస్ట్ ప్రోగ్రామర్
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరి తేదీ: ఏప్రిల్ 12
- వెబ్‌సైట్: https://www.ibps.in

**ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్**

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్.. తెలంగాణ చరిత్ర, డీఎస్సీ.. సోషల్ స్టడీస్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# వాక్ స్వాతంత్ర్యాన్ని, సంఘ సంక్షేమాన్ని సమన్వయ పరిచే భాగం?




1. కింది వాటిని జతపరచండి?

| జాబితా -1 రాజ్యాంగ సవరణలు | జాబితా -2 అంశాలు |
|---|---|
| ఎ) 69వ రాజ్యాంగ సవరణ చట్టం (1991) | 1) బాడుగల (రెంట్) ట్రిబ్యునల్ ఏర్పాటు |
| బి) 75వ రాజ్యాంగ సవరణ చట్టం (1994) | 2) అరుణాచల్ ప్రదేశ్ పంచాయతీల్లో ఎస్సీలకు రిజర్వేషన్ కల్పించకపోవడం |
| సి) 80వ రాజ్యాంగ సవరణ చట్టం (2000) | 3) గ్రామస్థాయిలో పంచాయతీలను నెలకొల్పటం |
| డి) 83వ రాజ్యాంగ సవరణ చట్టం (2000) | 4) 10వ ఆర్థిక సంఘం సిఫారసులు |
| | 5) ఢిల్లీకి జాతీయ రాజధాని భూభాగ హోదాను కల్పించడం |

1) ఎ-5, బి-1, సి-4, డి-2 2) ఎ-1, బి-5, సి-3, డి-4
3) ఎ-5, బి-1, సి-3, డి-4 4) ఎ-3, బి-4, సి-5, డి-1

2. ఇచ్చిన సంకేతాల ఆధారంగా కిందివాటిని జతపరచండి?

| జాబితా -1 రాజ్యాంగంలోని అంశాలు | జాబితా -2 స్వీకరించిన దేశం |
|---|---|
| ఎ) రాజ్యవిధాన ఆదేశిక సూత్రాలు | 1) ఆస్ట్రేలియా |
| బి) ప్రాథమిక హక్కులు | 2) కెనడా |
| సి ) కేంద్ర-రాష్ట్ర సంబంధాల ఉమ్మడి జాబితా | 3) ఐర్లాండ్ |
| డి) యూనియన్‌కు అత్యధిక అధికారాలు, యూనియన్‌గా భారతదేశం | 4) యునైటెడ్ కింగ్‌డమ్ |
| | 5) అమెరికా సంయుక్త రాష్ట్రాలు |

1) ఎ-5, బి-1, సి-4, డి-2 2) ఎ-1, బి-5, సి-3, డి-4
3) ఎ-5, బి-1, సి-3, డి-4 4) ఎ-3, బి-4, సి-5, డి-1

3. రాజ్యాంగ పీఠికలో కనిపించే కింది పదాలను సరైన క్రమంలో అమర్చండి?
ఎ) లౌకిక బి) ప్రజాస్వామ్య
3) గణతంత్ర డి) సామ్యవాద
ఇ) సార్వభౌమ
1) డి, బి, ఎ, ఇ, సి 2) ఇ, డి, ఎ, బి, సి
3) ఎ, బి, డి, సి, ఇ 4) సి, డి, బి, ఎ, ఇ

4. ప్రవేశిక భారత రాజ్యాంగంలోని ప్రాథమిక నిర్మాణంలోని అంతర్భాగం అని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పు చెప్పింది?
1) కేశవానంద భారతి
2) మినర్వామిల్స్
3) ఎస్.ఆర్.బొమ్మై
4) గోలక్‌నాథ్

5. భారతదేశం సార్వభౌమాధికారాన్ని సమర్థించడం, సంరక్షించడం, ఐక్యత, అఖండతను పరిరక్షించేది ఏది?
1) రాజ్యాంగం పీఠిక
2) రాజ్యవిధాన ఆదేశిక సూత్రాలు
3) ప్రాథమిక హక్కులు
4) ప్రాథమిక విధులు

6. భారత రాజ్యాంగం ఏ సంవత్సరం వరకు భారతదేశాన్ని సార్వభౌమ ప్రజాస్వామ్య గణతంత్రంగా కొనసాగించింది?
1) 1962 2) 1972
3) 1974 4) 1976

7. అన్యోన్యత, అఖండత పరమోద్దేశం?
1) వేర్పాటు వాదం ఖండన
2) దేశాన్ని విభజన చేయడం
3) రాష్ట్రాలను విభజన చేయడం
4) రాష్ట్రాలను దేశాన్ని పటిష్ఠం చేయడం

8. రాజ్యాంగంలోని అధికరణ 14 కింది దేన్ని నిషేధించదు?
1) క్లాస్ చట్టం
2) న్యాయమైన వర్గీకరణ
3) తారతమ్యం 4) విడదీయం

9. ఏదైనా భూభాగం ఆక్రమించుకోవడం, వదులు కోవడం దేని ద్వారా సంక్రమిస్తుంది?
1) సార్వభౌమాధికారం
2) డిప్లొమాటిక్ అధికారం
3) న్యాయాధికారం
4) శాసనాధికారం

10. పాకిస్థాన్ బెరుబారి యూనియన్‌ను భారతదేశం దేని ప్రకారం వదులుకోవచ్చు.
1) 4వ రాజ్యాంగ సవరణ
2) 24వ రాజ్యాంగ సవరణ
3) 9వ రాజ్యాంగ సవరణ
4) 19వ రాజ్యాంగ సవరణ

11. బెరుబారి కేసులో సుప్రీంకోర్టు రాజ్యాంగంలోని పీఠికను ఏ విధంగా పేర్కొన్నది?
1) రాజ్యాంగంలో భాగం
2) రాజ్యాంగంలో భాగం కాదు
3) రాజ్యాంగంలో అతిముఖ్య భాగం
4) దేనికి పనికి రానిది

12. ఏ కేసులో పీఠికను సవరించవచ్చని సుప్రీం కోర్టు పేర్కొన్నది?
1) గోపాలన్
2) ఎ.డి.ఎం. జబల్‌పూర్ కేసు
3) సజ్జన్ సింగ్ కేసు
4) కేశవానంద భారతి కేసు

13. రాజ్యాంగం ప్రకారం సర్వసత్తాక ప్రజాస్వామ్య సార్వభౌమాధికారం ఎవరికుంటుంది?
1) రాష్ట్రపతి
2) రాష్ట్ర శాసనసభ్యులు
3) ప్రజలు 4) పార్లమెంటు మెంబర్లు

14. ప్రత్యక్ష ప్రజాస్వామ్యం కోరుకునేది?
1) రాష్ట్రపతి తరహా పాలన
2) గవర్నర్ ఎన్నుకోవడం
3) పార్లమెంటరీ తరహా పాలన
4) పార్లమెంట్ మెంబర్లు

15. ఎల్ఐసీ ఆఫ్ ఇండియా వర్సెస్ కన్స్యూమర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ కేసు సందర్భంగా పీఠిక గురించి సుప్రీంకోర్టు ఏ విధంగా పేర్కొన్నది?
1) రాజ్యాంగంతో సంబంధం లేదు
2) రాజ్యాంగంపై ఆధారపడేది
3) రాజ్యాంగంలో భాగం
4) రాజ్యాంగానికి అలంకారం

16. Ecel Wear V/s Union of India కేసులో సుప్రీంకోర్టు రాజ్యాంగంలోని సోషలిజం ప్రాముఖ్యతను కింది విధంగా తెలిపింది?
1) ప్రైవేట్‌పరం చేయడం
2) జాతీయీకరణ & ఇండస్ట్రీలను ప్రభుత్వపరం చేయడం
3) వ్యక్తుల పరం చేయడం
4) ఎస్సీ, ఎస్టీ సంక్షేమం

17. జీవన సౌకర్యం మెరుగైన ప్రమాణాలు అందరికి కలుగజేయాలని సుప్రీంకోర్టు ఏ కేసులో తెలిపింది?
1) డి.ఎస్.నకర 2) గోలక్‌నాథ్
3) ఉన్నికృష్ణ 4) మెహన్‌జైన్

18. లౌకిక రాజ్యం గొప్పతనం దేనిలో ఇమిడి ఉంది?
1) న్యాయం 2) సమానత్వం
3) సౌభ్రాతృత్వం 4) స్వేచ్ఛ

19. సెక్యులరిజం అనే పదం రాజ్యాంగంలో పొందుపరచక ముందు రాజ్యాంగంలోని ఏ అధికరణలు సెక్యులరిజం గురించి తెలిపేవి?
1) అధికరణ 14 నుంచి 18
2) అధికరణ 19 నుంచి 22
3) అధికరణ 23 నుంచి 24
4) అధికరణ 25 నుంచి 28

20. సెక్యులరిజం మౌలిక అంశంగా తెలిపిన కేసు?
1) కేశవానంద భారతి కేసు
2) బొమ్మై కేసు
3) సునీల్ బాత్రా కేసు 4) 1, 2

21. రాజ్యాంగంలోని పీఠిక సూచించేది?
1) రాజ్యాంగం దేని ఆధారంగా చేశారు
2) రాజ్యాంగానికి అనుబంధం
3) రాజ్యాంగానికి సంబంధం లేనిది
4) పీఠికను అతిక్రమించడానికి లేదు

22. పీఠికలో స్వేచ్ఛ సమానత్వంతోపాటు ముఖ్యమైన మూడో అంశం?
1) సాంఘిక 2) సోదర తత్వం
3) ప్రజాస్వామ్యం 4) సంక్షేమం

23. 1976లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా చేర్చిన పదం?
1) మతాతీతం 2) ప్రజాస్వామ్యం
3) గణతంత్రం 4) స్వేచ్ఛ

24. రాజ్యాంగంలోని పీఠిక ద్వారా భారతదేశం ఏ ఇతర దేశానికి బానిస కాదని సూచించే పదం?
1) స్వేచ్ఛ 2) ప్రజాస్వామ్యం
3) సమ సమాజం
4) సార్వభౌమ దేశం

25. సమసమాజం న్యాయాన్ని సూచిస్తుంది?
1) సర్వాధికారం 2) మతాతీతం
3) నియంతృత్వం
4) సమానంగా పంచడం

26. పీఠికలోని స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే భావాలను ఏ విప్లవం నుంచి గ్రహించారు?
1) రష్యా 2) ఫ్రెంచి
3) అమెరికా 4) జర్మనీ

27. సామ్యవాదం, లౌకిక వాదం అనే రెండు పదాలను భారత రాజ్యాంగంలో ఏ సవరణ ద్వారా చేర్చారు?
1) 44 2) 40 3) 38 4) 42

28. కింది వాటిలో పీఠిక స్వభావాన్ని తెలియచేయనిది?
1) పీఠిక రాజ్యాంగ నిబంధనలను అధిగమించరాదు
2) పీఠిక రాజ్యాంగ నిబంధనల్లోని సందిగ్ధతను తొలగించడానికి ఉపయోగపడుతుంది
3) పీఠిక న్యాయ సమ్మతమైంది
4) పీఠిక ప్రభుత్వాధికారంపై పరిమితి విధించలేదు

29. స్వాతంత్ర్యం, సమానత్వం, సౌభ్రాతృత్వం మన రాజ్యాంగం ముందు మాటలో తీసుకొన్నాం. దానికి ప్రేరణ ఇచ్చింది?
1) ఫ్రెంచి విప్లవం 2) రష్యా విప్లవం
3) అమెరికా స్వాతంత్ర్య ప్రకటన
4) యూఎన్‌వో చార్టరు

30. భారత రాజ్యాంగం ఏ భాగంలో చింతన భావ ప్రకటన విశ్వాసం, నమ్మకం, ప్రార్థన, స్వేచ్ఛ అనే పదాలు ఉంటంకించబడ్డాయి?
1) ప్రాథమిక హక్కులు
2) ఆదేశిక సూత్రాలు
3) పీఠిక
4) కేంద్ర న్యాయస్థానం

31. భారతదేశం లౌకిక రాష్ట్రం కారణం?
1) అశాంతికి దోహదపడే బాహాటంగా జరుపుకొనే ప్రార్థనలకు వీలయ్యే పరిస్థితులు
2) విశ్రాంతి వసతులు, ప్రార్థనా స్థలాలు. పబ్లిక్ బావులు ప్రజలందరికీ అందుబాటులో ఉండే పరిస్థితులు
3) రాష్ట్రం ఏ ఒక్క మతానికి చేయూతనీయకపోవటం
4) సర్వమతాలు ప్రభుత్వం నుంచి ధన సహాయాన్ని ఆశించకపోవడం

32. వాక్ స్వాతంత్ర్యాన్ని, సంఘ సంక్షేమాన్ని సమన్వయ పరిచే భాగం?
1) రాజ్యాంగంలో 4వ భాగం
2) రాజ్యాంగంలో 8వ భాగం
3) రాజ్యాంగ అవతారిక
4) రాజ్యాంగ షెడ్యూల్

33. ఆర్టికల్ 338 ప్రకారం జాతీయ కమిషన్‌ను కింది ఎవరి కోసం నియమిస్తారు?
1) బీసీలు 2) ఎస్టీలు
3) మైనారిటీలు 4) ఎస్సీలు

34. భారత రాజ్యాంగ పీఠికలోని పదాల సరైన వరుస క్రమం ఏది?
ఎ) సామ్యవాదం
బి) సార్వభౌమాధికారం
సి) సౌభ్రాతృత్వం
డి) సామాజిక న్యాయం
1) ఎ, బి, సి, డి 2) డి, సి, బి, ఎ
3) బి, ఎ, డి, సి 4) బి, ఎ, సి, డి

35. భారత రాజ్యాంగ పీఠికలో ఏ భావనలో లౌకికత్వం ఇమిడి ఉంది?
1) న్యాయం 2) స్వేచ్ఛ
3) మత స్వాతంత్ర్యం
4) సౌభ్రాతృత్వం

36. పీఠికలోని ప్రజాస్వామ్య భావనను పటిష్ఠం చేయడానికి రూపొందించిన రాజ్యాంగ సవరణ ఏది?
1) 42వ సవరణ 2) 44వ సవరణ
3) 73వ సవరణ 4) 88వ సవరణ

37. భారత రాజ్యాంగ పీఠికకు ఆధారమేది?
1) నెహ్రూ ప్రకటించిన లక్ష్యాల తీర్మానం
2) రష్యన్ రాజ్యాంగం
3) ఫ్రెంచ్ రాజ్యాంగం 4) పైవన్నీ

సమాధానాలు

| | | | |
|---|---|---|---|
| 1-1 | 2-4 | 3-2 | 4-1 |
| 5-1 | 6-4 | 7-1 | 8-2 |
| 9-1 | 10-3 | 11-2 | 12-4 |
| 13-3 | 14-1 | 15-3 | 16-4 |
| 17-1 | 18-4 | 19-4 | 20-4 |
| 21-1 | 22-2 | 23-1 | 24-4 |
| 25-4 | 26-1 | 27-1 | 28-3 |
| 29-1 | 30-3 | 31-3 | 32-3 |
| 33-4 | 34-4 | 35-2 | 36-3 |
| 37-4 | | | |

విన్నర్స్ పబ్లికేషన్ సౌజన్యంతో...